# స్వయంవరం

సి.ఎన్. చంద్రశేఖర్

రైలు ఏదో స్టేషన్‌లో ఆగడంతో మెలకువ వచ్చింది విజయకు. మొదట అసలు తను ఎక్కడున్నదో గుర్తురాలేదు. తరువాత తనకు 'సాయిరాం ఇండస్ట్రీస్'లో స్టెనో పోస్టుకు ఇంటర్వ్యూ రావడం, తల్లి తనను హైదరాబాద్ పంపడానికి ఒప్పుకోకపోవడం, తండ్రే తల్లిని ఒప్పించి తనను ట్రైను ఎక్కించడం గుర్తొచ్చింది. మెల్లగా కిటికీకి ఉన్న షట్టర్‌ను పైకి తీసి స్టేషన్ పేరు చూసింది. గుంతకల్.

షట్టరు మూసేసి ఎదురుగా ఉన్న బెర్త్‌కేసి చూసింది. విశాల్ నిద్రపోతున్నాడు. అతనూ తనతోపాటే తిరుపతిలో ట్రైన్ ఎక్కాడు. కడప వచ్చేవరకూ పుస్తకం చదువుకొంటూ కూర్చున్నాడు. ట్రైను కడప స్టేషన్‌లో ఆగగానే తను వాటర్ బాటిల్ తీసుకొని లేచింది. అతను వెంటనే ''ఇటివ్వండి. నీళ్ళు నేను తెస్తాను'' అంటూ బాటిల్ తీసుకొని బయటకు వెళ్ళాడు. నీళ్ళు తెచ్చిచ్చాక ''థాంక్సండీ. మీకు భోజనం...'' అంది.

''స్టేషనులో హోటలుంది. మీరు నా సూట్‌కేస్ చూసుకొన్నారంటే నేను వెళ్ళి టిఫిన్ తిని వస్తాను'' అన్నాడు.

''టిఫినే అయితే నాతోనే తినండి. మా అమ్మ ముగ్గురికి సరిపడ టిఫిన్ పెట్టింది.''

''అబ్బే ఎందుకండీ. మీ అమ్మగారు అంత ప్రేమగా మీకోసం పెట్టిస్తే అందరికీ పంచేస్తారా. ఫరవాలేదు. నేను హోటల్‌లో తింటాను.''

''ప్లీజ్. నామాట వినండి. అసలు ప్రయాణాల్లో ఎక్కడబడితే అక్కడ తినడం మంచిదికాదు. మీరు నాతోనే తింటున్నారు.''

తప్పదన్నట్టు కూర్చున్నాడు. టిఫిన్ పూర్తి చేశాక నీళ్ళు త్రాగారు. అతను మళ్ళీ వెళ్ళి బాటిల్‌లో నీళ్ళు తెచ్చాడు.

తర్వాత ఇద్దరూ మాట్లాడుకోసాగారు.

''నా పేరు విశాల్. మీ పేరు?''

''విజయ.''

''ఏం చేస్తున్నారు?''

''బి.ఎస్.సి చేశాను. టైపు షార్ట్‌హాండ్ పాసయ్యాను. కంప్యూటర్స్‌లో కొన్ని కోర్సులు చేశాను''

''బి.ఎస్.సి.లో మీ సబ్జెక్ట్స్.''

'మాథ్స్, ఫిజిక్స్ అండ్ కెమిస్ట్రీ.''

''ఇంజనీరింగ్‌కు ప్రయత్నించలేదా మీరు.''

''ఎందుకు లేదు. కెమికల్ ఇంజనీరింగ్‌లో ఫ్రీ సీటే వచ్చింది. మా అమ్మానాన్నలకు ఏకైక కుమార్తెను నేను. నన్ను వేరే ఊరికి ఒంటరిగా పంపడం ఇష్టంలేక తిరుపతిలోనే బి.ఎస్.సి. చేర్పించారు.''

''తల్లితండ్రుల అభిమానం ఒకోసారి పిల్లల భవిష్యత్తుకే ప్రతిబంధకం అవుతుంది.''

''లేదు లేదు. నేనలా అనుకోవడంలేదు. నేను పట్టుబట్టి ఉంటే చేర్పించేవారే. నాకూ ధైర్యం లేకపోయింది. మా అమ్మానాన్నల్ని చూడకుండా ఒకరోజు కూడా నేను ఉండలేను. వాళ్ళను పొందిన నేను ఎంతో అదృష్టవంతురాలిని. వాళ్ళిద్దరూ పోట్లాడుకొన్న సందర్భమే లేదు. ఒకరి మాటకు మరొకరు గౌరవమిస్తారు. ముఖ్యంగా మా నాన్న నాతో క్లోజ్ ఫ్రెండ్‌లా మూవ్ అవుతారు. ప్రతి విషయాన్ని విశ్లేషించి చెపుతారు. ఎన్ని డౌట్లు అడిగినా విసుక్కోకుండా చెప్తారు. రామాయణ భారతాల దగ్గర్నుంచీ షేక్స్పియర్ డ్రామాల వరకూ అన్నీ నాకు చెప్పారు. సంగీతం నేర్పించారు. మంచి సాహిత్యం చదివింపజేశారు.''

''మీ అమ్మానాన్నల్ని విమర్శించినందుకు మీకు కోపం వచ్చినట్లుంది. నేను యధాలాపంగా అన్నాను. అయినా అంత మంచి తలితండ్రుల్ని పొందిన మీరు నిజంగా అదృష్టవంతులే.''

''థాంక్యూ. అన్నట్టు నా విషయాలు చెప్పి మిమ్మల్ని బోర్ కొట్టిస్తున్నానేమో కదూ!''

''అలాంటిదేమీ లేదు. మీరు ఎన్నాళ్ళనుంచో పరిచయమున్న స్నేహితుని వలె నన్ను భావిస్తున్నందుకు నాకు చాలా ఆనందంగా ఉంది.''

''కొంతమందిని చూస్తే అలాగే ఫీల్ అవుతాము. నేనిక పడుకొంటాను. 'ఎర్లీ టు బెడ్ ఎర్లీ టు రైజ్' అన్నది మా నాన్నగారి పాలసీ. గుడ్‌నైట్.''

''గుడ్‌నైట్'' తనూ పడుకొంటూ అన్నాడు విశాల్.

చిన్నగా నవ్వుకొంది తమ సంభాషణ గుర్తొచ్చి. అంతా తన గురించి వాగడమే గాని అతని గురించి అడగలేదు తను. తన తండ్రి నుంచి నేర్చుకొన్న సంస్కారం ఏమైంది? కనీసం ఉదయమైనా అడగాలి. మిగతా బెర్త్‌లవైపు చూసింది. తామిద్దరూ కాక మరో రెండు బెర్తుల్లోనే ప్రయాణీకులు వున్నారు. బహుశ కడప తర్వాత వాళ్ళు ట్రైను ఎక్కినట్లున్నారు.

ఉదయం అయిదు గంటలకు సోపూ, బ్రష్ తీసుకొని టాయిలెట్‌వైపు నడిచింది విజయ. కంపార్ట్‌మెంట్ ద్వారం దగ్గర తలుపు తెరచుకొని బయటకు చూస్తూ నిలబడి వున్నాడు విశాల్. అతనికి గుడ్‌మార్నింగ్ చెప్పి టాయిలెట్‌లోకి వెళ్ళింది. మేకప్ అయి తిరిగి వస్తూంటే అతను అక్కడే నిలబడి వుండటం చూసింది.

విశాల్ ఆమెవైపు చూస్తూ, ''ఏమిటి, ఇంత తొందరగా లేచారు. హైదరాబాద్ చేరడానికి ఇంకా నాలుగు గంటలు పడుతుంది.''

''నాకు ఉదయం ఐదు గంటలకు నిద్రలేవడం అలవాటు. శెలవు రోజైనాసరే. మా నాన్నగారు నాకలా అలవాటు చేశారు.''

''అంత తొందరగా లేచి ఏం చేస్తారు?''

''ఏం చేయాలి అన్న ప్రశ్నే రాదు నాకు. ముందు స్నానం చేస్తాను. ఆ తర్వాత సుబ్బలక్ష్మి సుప్రభాతం వింటాను. ఇంటి ముందు ముగ్గులు వేస్తాను. పూలు కోసి మాలలు చేస్తాను. సంగీతం ప్రాక్టీస్ చేస్తాను. ప్రకృతిని చూస్తూ పరవశించి పోతూంటాను.''

''మంచి అభిరుచులు మీవి.''

''అన్నట్టు అడగడం మరచాను. మీరేం చేస్తున్నారు?'' హైదరాబాద్ ఏ పనిగా వెళ్తున్నారు?''

''నేను ఎమ్.ఏ. చదివాను. నిరుద్యోగిగా నా సర్వీస్ అయిదేళ్ళు. ఈరోజు మధ్యాహ్నాం 'సాయిరాం ఇండస్ట్రీస్' అని ఇండియాలోని పెద్ద కంపెనీల్లో ఒకటి- అందులో ఇంటర్వ్యూ ఉంది. అందుకే ఈ హైదరాబాద్ ప్రయాణం.''

''అరె. సాయిరాం ఇండస్ట్రీస్‌లో ఇంటర్వ్యూనా. నాకూ ఈరోజు మధ్యాహ్నాం అందులోనే ఇంటర్వ్యూ'' ఆశ్చర్యంగా అంది విజయ.

''సో మీరు నాకు కాంపిటీటర్ అన్నమాట. బెస్టాఫ్ లక్''

'థాంక్యూ. అబ్బ సూర్యోదయం ఎంత బాగుంది కదూ.'' అతని ప్రక్కనుంచి బయటకు చూస్తూ అంది. ''చీకటి మెల్లగా మాయమై వెలుతురు అంతటా వ్యాపించడం ఎంత అందమైన దృశ్యం.'' తన్మయత్వంగా అంది.

''కానీ నా జీవితంలో వెలుగు రావడానికి ఇంకా ఎన్ని సూర్యోదయాలు కావాలో.''

''మీ జీవితానికేమైంది? మీకేమైనా ప్రాబ్లమ్స్ ఉన్నాయా?''

''ఇల్లు గడవడం ప్రాబ్లమ్. అనారోగ్యంతో వున్న తల్లి, పెళ్ళికి ఎదిగిన చెల్లెలు, చదువుకొంటున్న తమ్ముడు. వీళ్ళను పోషిస్తూ నా బాధ్యతలు కూడా నెరవేర్చాలి. అందుకే నాకు అర్జంటుగా ఒక ఉద్యోగం కావాలి. కాని అది అంత తొందరగా నాకు దొరికేలా లేదు.''


''ఈరోజు మీరు ఇంటర్వ్యూలో సెలక్ట్ అవుతారు లెండి.''

''మీకు జ్యోతిష్యం తెలుసా?'' తమాషాగా అడిగాడు.


''భగవంతుడిపై నాకు నమ్మకముంది కనుక. ముందు మీరు నవ్వండి. బీ ఆప్టిమిస్టిక్. మీరిలా డీలా పడ్డ ముఖంతో ఉంటే ఎవరు ఉద్యోగం ఇస్తారు చెప్పండి. బీ ఏక్టివ్'' అతడిని ఉత్సాహపరుస్తూ అంది. అటుపై అతను మామూలుగానే మాట్లాడసాగాడు.

హైదరాబాదు చేరగానే తనను రిసీవ్ చేసుకోవడానికి స్టేషన్‌కు వచ్చిన మేనమామతో వెళ్ళిపోయింది విజయ.

• • •



విజయ సాయిరాం ఇండస్ట్రీస్‌లో అడుగుపెట్టగానే ఎదురొచ్చాడు విశాల్.



## రెప్పపాటు

ఒక రెప్పపాటుకి ఆరు సెకండ్లు పడుతుంది. ఆ లెక్కన చూస్తే ఒక మనిషి జీవితకాలంలో తనకి తెలియకుండానే 25 కోట్ల మార్లు కనురెప్పలు తాటిస్తాడన్నమాట. ఆ లెక్కన గుండె ఎన్నిసార్లు కొట్టుకుంటుందో తెలుసుకోండి.

## శైల్ఫిష్ స్పెషాలిటీ

భూమిమీద ఎన్ని జీవరాసులున్నాయో అంతకన్నా ఎన్నో రెట్లు జీవరాసులు సముద్రంలో వున్నాయి. అన్నిటిలోనూ సముద్ర జంతువులే గొప్ప. ఏనుగుకన్నా తిమింగలం బరువైనది. అలాగే భూమిమీద గుర్రం పరిగెత్తే వేగం కన్నా నీటిలో శైల్ఫిష్ అనే చేప వేగంగా ఈదగలదు.

## మిణుగురు పురుగులతో డెకరేషన్

కొన్ని ఉష్ణదేశాలలో అడవులలో సంచరించే తెగలవారు మిణుగురుపురుగులనుపట్టి ఒక గాజుపాత్రలో బంధించి లాంతరు లాగ ఉపయోగించుకుంటారు. క్యూబా మొదలైన ట్రాపికల్ దేశాలలోని కొంతమంది స్త్రీలు బ్రతికివున్న మిణుగురు పురుగుల్ని వాళ్ళ గౌన్ల మీద, ఆభరణాలమీద అతికించుకుని అలంకరించుకుంటారు.

## ఏపిల్ తర్వాత

ప్రపంచంలో అత్యధికంగా పెంచబడుతున్న చెట్లు ఏపిల్ చెట్లు. ఎక్కువగా తింటున్న ఫలాలు ఏపిల్సే. రెండోస్థానం జామపళ్ళో, మామిడిపళ్ళో అనుకుంటున్నారా, కానే కాదు. పీర్ పళ్ళు. అవి రెండోస్థానాన్ని ఆక్రమిస్తున్నాయి. అవీ ఏపిల్ జాతికి చెందినపళ్ళే.

**- రాపేటి**

''హలో.. రండి. ఇంటర్వ్యూ అందరికీ అయిపోయింది. ఇక మిగిలింది మనిద్దరమే.''

''మీకెలా తెలుసు'' ఆశ్చర్యంగా అడిగింది విజయ.

''రిసెప్షనిస్టుతో ఫ్రెండ్‌షిప్ చేశాను. అంతా చెప్పేసింది. ఐదేళ్ళు ఉద్యోగాల వేటలో ఉన్నా కదండీ. ఆ అనుభవం. మూడు పోస్టులకు పదిమందిని పిలిచారట. ప్రొద్దున అయిదుమందిలో ఇద్దరు సెలక్టయ్యారట. సాయంత్రం బ్యాచ్‌లో ఒకతనికి ఛార్జీలిచ్చి పంపేశారు. ఇద్దరు రాలేదు. ఇక మిగిలింది మనిద్దరమే.

ఒకరికి ఉద్యోగం, ఒకరికి ఛార్జీలు.''

''పదండి. మనల్ని పిలుస్తారేమో'' అంది విజయ.

''వాళ్ళు కాఫీ బ్రేక్‌లో వున్నారు. అక్కడే కూర్చొని మాట్లాడుకొందాం పదండి.''

ముందు విజయకు పిలుపువచ్చింది. వెళ్ళిన ఐదు నిముషాల్లోనే బయటకు వచ్చేసింది. తర్వాత లోపలికెళ్తున్న విశాల్‌తో ''ఆల్ ద బెస్ట్. నేను మీకోసం వెయిట్ చేస్తుంటాను.'' అంది.

పది నిమిషాల తర్వాత విశాల్ బయటికొచ్చాడు. అతని ముఖం ఆనందంతో నిండి ఉంది.

''నాకు ఉద్యోగం వచ్చిందండీ విజయగారూ.''

''కంగ్రాట్యులేషన్స్'' మనస్ఫూర్తిగా అభినందించింది విజయ.

''నిజం చెప్పండి, మీరు నాకోసం ఈ ఉద్యోగం వదులుకొన్నారు కదూ.''


''లేదే. అసలు మీకా ఆలోచన ఎలా వచ్చింది?''

''విజయగారూ, మీకు అబద్ధాలు చెప్పడం మీ నాన్నగారు నేర్పలేదని నా నమ్మకం.''

తప్పదన్నట్టు అతనివైపు చూస్తూ, ''నాకు ఉద్యోగం అంత అవసరమేం కాదు. కాని మీకు చాలా అవసరం. అందుకే వాళ్ళు నేను సెలక్టయ్యానని చెపితే జీతం ఎంతని కనుక్కొని నాకు చాలదని చెప్పాను.''

''థాంక్యూ. థాంక్యూ వెరీమచ్. పదండి. ఇక్కడే కేంటిన్ వుంది. సెలబ్రేట్ చేసుకుందాం.''

కేంటిన్‌లో కూర్చున్నాక అడిగాడు విశాల్-




''ఎందుకు నా మీద ఇంత అభిమానం మీకు. కొంపదీసి మీరు నన్ను ప్రేమించడం లేదు కదా'' ఆమెనే గమనిస్తూ అన్నాడు.

''యస్. ప్రేమిస్తున్నాను. ఓ స్నేహితుడిలా. ఓ సోదరుడిలా..చాలా.''

''అది నా అదృష్టం విజయగారూ. మీ అభిరుచులకు, మంచితనానికి తగిన భర్త దొరకాలని నేను కోరుకొంటున్నాను.''

''మా తల్లిదండ్రులు ఎవర్ని చేసుకోమంటే అతన్నే చేసుకొంటాను. ఎందుకంటే నా క్షేమం కోరే వారిలో వారే మొదటివారు కదా. పైగా వారి సెలక్షన్‌పై నాకు నమ్మకం వుంది.''

ఆమెనే విస్మయంగా చూస్తూ అనుకొన్నాడు విశాల్-

'ప్రతి ఆడపిల్లా ఈమెలా ఇంత బ్రాడ్‌గా ఆలోచించగలిగితే సమాజంలో ఆడపిల్లలు మోసపోవటాలు, ఆత్మహత్యలు చేసుకోవటాలు ఉండేవి కావు కదా.''

''ఏమిటి- ఆలోచిస్తున్నారు?''

''ఏం లేదు. స్వీటు ఈ రోజే నాకు స్వీట్‌గా అనిపిస్తోంది.''

''మరి నే వస్తాను'' కూల్‌డ్రింక్ కూడా తాగాక విజయ అంది.

''మీరు తిరుపతి ఎప్పుడెళ్తున్నారు?''

''ఓ వారం రోజులు ఇక్కడే వుంటాను. చాలా ఏళ్ళ తర్వాత మా మేనమామగారింటికి వచ్చాను. వాళ్ళు ఇప్పుడే పంపరు నన్ను.''

''ఓకే. మనం మళ్ళీ మళ్ళీ కలవాలి. కలుస్తాం కూడా. గుడ్ బై ఫ్రెండ్.'' విశాల్ అన్నాడు.

విజయ కూడా గుడ్‌బై చెప్పి శెలవు తీసుకుంది.

● ● ●

''అమ్మా.. విజయా''

తండ్రి పిలుపు విని అతని దగ్గరకొచ్చి కూర్చుంది విజయ.

''విజయా! ఈమధ్య నీకొక సంబంధం వచ్చింది. అబ్బాయి పేరు చైతన్య. ఇంజనీరింగ్ చదివి ఎమ్.బి.ఏ. కూడా చేశాడు. సాయిరాం గ్రూప్ ఆఫ్ కంపెనీకి ఎం.డి. నిన్నెక్కడో చూశాడట. నీవు చాలా నచ్చావట. అతని తండ్రి నాకు ఉత్తరం రాశారు. కోటీశ్వరులైనా మంచి మర్యాదస్తులని విన్నాను. అబ్బాయి గురించి కూడా వాకబు చేశాను. మంచివాడనే చెప్పారు. ఈ ఫోటో చూడు.''

ఫోటో తీసి చూసింది. వెంటనే తన అంగీకారం తెలిపింది.

''మంచిదమ్మా.. పెళ్ళిచూపులకు రమ్మని కబురు చేస్తాను.''

విజయ పెళ్ళిచూపులు జరగడం, ఇద్దరికీ ఒకరినొకరు నచ్చడం, ముహూర్తం నిర్ణయించడం జరిగిపోయింది. కొద్దిరోజుల్లోనే చైతన్య, విజయ భార్యాభర్తలయ్యారు.

పెళ్ళి రిసెప్షన్‌లో చైతన్య విశాల్‌ను విజయకు పరిచయం చేశాడు.

''నమస్తే'' ఆశ్చర్యంగా అతన్ని చూస్తూ అంది.

''నమస్తే. విష్ యు హేపీ మేరీడ్ లైఫ్. నేను

కోరుకున్నట్లుగానే మీకు మంచి భర్త దొరికాడు. చైతన్య మంచివాడే కాదు సంస్కారవంతుడు కూడా. మీ అభిరుచులకు తగిన వాడు.''

''మీ బాస్ గురించి బాగా తెలుసుకున్నారే.''

''వాడు నా బాస్ కాదు. నా ప్రాణస్నేహితుడు.''

''మరి మీరు ఆయన కంపెనీలో ఉద్యోగం కోసం ప్రయత్నించడం...''

''అన్నీ వాడే మీకు మెల్లగా చెప్తాడులెండి. చైతన్యా, కేరీ ఆన్'' అంటూ వెళ్ళిపోయాడు.

విజయ చైతన్యను దూరంగా లాక్కొనిపోయి-

''నాకీ విషయం అర్జంటుగా చెప్పండి. విశాల్ మీ ఫ్రెండుగా వుండి మీ కంపెనీలో ఉద్యోగానికై ఎందుకు ప్రయత్నించాడు? ఇదంతా మీరు ఆడిన నాటకమా? నన్నెందుకలా మోసం చేశారు'' అంది బాధగా.

''విజయా- డోంట్ గెట్ ఎక్సయిటెడ్. మేము ఆడింది నాటకమే.

కాని నిన్ను మోసగించటానికి కాదు. నిన్ను నా దానిని చేసుకోవడానికి. వెయ్యి అబద్ధాలాడైనా ఒక పెళ్ళి చేయమన్నారు. విశాల్ కొన్ని అబద్ధాలే ఆడి మన పెళ్ళిచేశాడు. అసలు మా నాటకానికి కారణ మేమిటో చెప్తాను.

నాకు పెళ్ళీడు వచ్చి సంబంధాలు రావడం మొద లయ్యాక నాకు ఒక మధ్యతరగతి అమ్మాయిని, క్రమశిక్షణతో పెరిగి, చదువు సంస్కారం కలిగి, జాలి, కరుణ మూర్తీభవించి, సంగీత సాహిత్యాదు లందు అభిరుచి కలిగి, అందమైన మోముతో బాటు అందమైన మనసు కలదై, మన సాంప్రదా యాలపై గౌరవం కలిగిన అమ్మాయిని చేసుకోవా లని అనుకొన్నాను. ఏ అమ్మాయీ నా అంచనా లకు, అభిరుచులకు తగినట్లు దొరకలేదు. పెళ్ళి లేటైనా రాజీపడకుండా నా ఊహాసుందరి కోసం వెతుకుతూనే వున్నాను.

రెండు నెలల క్రితం నేను స్నేహితులతో తిరుమల కొచ్చాను. కాటేజ్ తీసుకొని రాత్రి విశ్రాంతి తీసుకొని మరుసటి రోజు ఉదయాన్నే దైవదర్శనం చేసుకోవా లని మా ప్లాన్.

మర్నాడు ఐదుగంటలకు నిద్ర లేచాను. తలుపు తీసుకొని బయటకు వచ్చి ఎదురుగా కన్పించిన దృశ్యాన్ని చూచి ముగ్ధుణ్ణయ్యాను. మైమరచిపో యాను.

ఎదురుగా ఉన్న కాటేజీ బయట సిటౌట్‌లో నీవు కురులు ఆరబెట్టుకొంటున్నావు. ప్రక్కనే టేప్ రికార్డ ర్‌లో త్యాగరాజు కీర్తన ''రారా మా యింటిదాక''- ఎస్. జానకి గొంతు.

నువ్వే నన్ను అలా పిలుస్తున్నట్టు ఫీలయ్యాను. ఎన్నాళ్ళుగానో వెతుకుతున్న నా జీవన సహచరివి నీవే అనే నిర్ణయానికొచ్చాను.

ఆ తర్వాత కొండపైన నీ వెన్నంటే వుండి నీకు పెళ్ళికాలేదని తెలుసుకొన్నాను. మీ యింటి అడ్రసు, ఫోన్ నెంబర్ అన్నీ సంపాదించాను. కాని నీ గురించి ఇంకా తెలుసుకోవాలనుకొన్నాను.

అందుకు నా స్నేహితుడు, ఆప్తుడైన విశాల్‌ని నియమించాను. వాడు సైకాలజీలో డాక్టరేట్ చేస్తు న్నాడు కాబట్టి అతడే ఈ పనికి సమర్థుడని భావిం చాను.

విశాల్ నీ స్నేహితురాలి ద్వారా నీవు మా కంపె నీలో ఉద్యోగానికి దరఖాస్తు వేసేలా చూశాడు. నీకు ఇంటర్వ్యూకు హైదరాబాదు రమ్మని పిలిచాం.

చెన్నైలో కూడా మా ఆఫీస్ వున్నా విశాల్ నీతో ఎక్కువసేపు గడపటానికి రైలు ప్రయాణమే అనువై నదని భావించాం.

ఆ తర్వాత జరిగింది నీకు తెలిసిందే. విశాల్ నీ గురించి ఎంతో గొప్పగా చెప్పాడు. అందం విష యంలోనే కాక అన్ని విషయాల్లోనూ మనమిద్దరం 'మేడ్ ఫర్ ఈచ్ అదర్'లా ఉన్నామట. నాకు అర్ధాంగిని నిర్ణయించే పనిలో తనకు ఒక మంచి స్నేహితురాలు దొరికినందుకు చాలా సంతోషిం చాడు.

వెంటనే నేను మా నాన్నకు విషయం చెప్పి మీ నాన్నగారికి ఉత్తరం రాయించాను. తన అంతస్థుకు తగరని మా నాన్న, మేము డబ్బున్న వాళ్ళమని మీ నాన్న ఈ సంబంధాన్ని తిరస్కరించకపోవడం మన అదృష్టం.

నీవు నాకు దొరికిన అపురూపమైన సంపదవు. నిన్ను ఏ లోటూ లేకుండా చూసుకొనే బాధ్యత నాది. ఇప్పుడు చెప్పు-

నేను చేసింది తప్పా. తప్పే అయితే నీవేశిక్ష విధిం చినా భరిస్తాను.''

విజయ కనులనిండా నీరు నిండి వుంది. తన కోసం ఇన్ని ప్రయత్నాలు చేశారా? ఏముంది తనలో గొప్పతనం? ఈ కంప్యూటర్ యుగంలో, ఇంటర్నెట్ యుగంలో ఇంకా మానవత్వపు విలువ లకు ప్రాధాన్యత నిస్తూ, సాంప్రదాయాలను గౌర విస్తూ, అటువంటి గుణాలే వున్న అమ్మాయికోసం ప్రయత్నించడం ఆమెకెంతో సంతోషాన్ని కలిగిం చింది.


''మీరు చేసింది తప్పుకాదు. కొత్త పద్ధతిలో 'స్వయంవరం' ఏర్పాటు చేసుకొని సాధించారు.''

''స్వయం వ రంలో విజయం వరించింది. అదే స్పెషాలిటీ.''

ఇద్దరూ మన స్ఫూర్తిగా నవ్వుకు న్నారు.

★

## లేటేస్ట్ ప్రేమలు



సినీరంగంలో ప్రేమలు అదోటైపని అందరికీ తెలి సిందే. ఎప్పుడెవరికి ప్రేమ పుడుతుందో, ఎవరికి విరక్తి కలుగుతుందో తెలీదు. లేటేస్ట్‌గా మాత్రం సిమ్రాన్, డాన్స్ మాస్టర్ రాజా సుందరం ప్రేమలో పడ్డారు. కాజోల్‌ని షారూఖ్‌ఖాన్, అభిషేక్ బచ్చన్‌ని ట్వింకిల్‌ఖన్నా, సల్మాన్‌ఖాన్‌ని ఐశ్వర్యారాయ్... ఇలా తెగ ప్రేమించేసుకుంటున్నారట. మరి ఈ ప్రేమలు పెళ్ళివరకూ నడుస్తాయో, పెటాకులయిపో తాయో చూద్దాం వుండండి.

## రెడ్‌లో రెడీనా!

ఈ మధ్య రాణీముఖర్జీ ఏ ఫంక్షన్‌కు అటెండ్ అయినా రెడ్‌కలర్ డ్రెస్సే వేసుకొని వెళ్తోందిట. అదేమిటని అందరూ ఆశ్చర్యపోతూ అడిగితే అప్పుడు విషయం బయటపెట్టిందిట... గోవిందా తనని ఎప్పుడూ రెడ్‌కలర్‌లోనే చూడాలనుకుంటు న్నానని, రెడ్‌కలర్ రెచ్చగొడుతుందని, నువ్వు రెడ్‌క లర్‌లో చాలా స్మార్ట్‌గా వుంటావని అన్నాడట. గోవిందా ఏం చెపితే అది గుడ్డిగా నమ్మేస్తోంది రాణీ ముఖర్జీ. అదీ సంగతి!

-వినత

